
బాగ్‌లింగంపల్లి చౌరస్తాలో జరిగిన బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి


ఓ అపార్ట్‌మెంట్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


పద్మశాలి భవన్‌లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న అఖిల భారత పద్మశాలి సంఘం మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు వనం దుశ్యంతల

సద్దుల శోభ

అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు

సద్దుల బతుకమ్మ సంబురాలు గురువారం అంబర్‌పేట/ముషీరాబాద్ నియోజకవర్గాల్లో కనులపండువగా జరిగాయి. మహిళలు ఎంతో నిష్టగా తీరొక్క పూలతో బతుకమ్మలను తయారు చేశారు. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా మహిళలు ఈ సద్దుల బతుకమ్మ సంబురాలను అంబరాన్నంటేలా నిర్వహించారు. గురువారం రాత్రి బాగ్‌లింగంపల్లి చౌరస్తాలో రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బతుకమ్మ సంబురాల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణలో జరుగుతున్న బతుకమ్మ సంబురాలు ప్రపంచానికే తలమానికమని అన్నారు. మహిళలంతా పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకలను కనులవిందుగా జరుపుకోవడం అభినందనీయం అన్నారు. ఇలాంటి సంబరాలు ప్రపంచంలో ఎక్కడా జరుగవన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కె.రవిచారి, బతుకమ్మ సంబరాల నిర్వాహకులు ఉండగోని భరత్‌గౌడ్, జయపాల్‌రెడ్డి, రమేష్‌రాం, ఉదయ్‌భగవత్, కిరణ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

– సుందరయ్య విజ్ఞన కేంద్రం


బతుకమ్మ చౌక్‌లో సద్దుల బతుకమ్మ వేడుకలకు వేలాదిగా హాజరైన మహిళలు










అశోక్‌నగర్ స్ట్రీట్ నం.4లో బతుకమ్మతో ఎమ్మెల్యే ముఠాగోపాల్, పద్మసూర్యప్రకాష్, రమణయాదవ్


చిక్కడపల్లిలో టీపీసీసీ వార్‌రూమ్ కో–చైర్మన్ అనిత జక్కని తయారు చేసిన బతుకమ్మ


వివేక్‌నగర్ జనతాపార్కు వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు, విద్యార్థులు


కాచిగూడలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్


టీఆర్టీ గ్రౌండ్‌లో బతుకమ్మ వేడుకల్లో బీఆర్‌ఎస్ యువనేత ముఠాజైసింహ


జీవశ్రీ ఆయుర్వేదిక్ వెల్‌నెస్‌లో బతుకమ్మలను పేర్చుతున్న కార్పొరేటర్ వై.అమృత


దుర్గా నల్లపోచమ్మ దేవాలయం వద్ద బతుకమ్మ వేడుకల్లో మహిళలు

బతుకమ్మ కుంటలో బతుకమ్మ ఆడేవరకు పోరాడతా..

మాజీ ఎంపీ వి. హనుమంతరావు



అంబర్‌పేట: బతుకమ్మకుంటలో మహిళలు బతుకమ్మ ఆడేవరకు తన పోరాటం కొనసాగిస్తానని మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేతలు వి.హనుమంతరావు అన్నారు. బతుకమ్మకుంట కోసం తాను పోరాటం చేస్తుంటే స్థానిక బీఆర్‌ఎస్ నేత ఎడ్ల సుధాకర్‌రెడ్డి తనపై అసత్య ఆరోపణలు చేస్తూ.. 'పరువు నష్టం దావా వేస్తానని ప్రకటిస్తున్నారని దానికి భయపడను' అని వీహెచ్ అన్నారు. గురువారం డీడీ కాలనీలోని ఆయన నివాసంలో మాట్లాడుతూ.. బతుకమ్మ కుంటలో కుంట ఉన్నట్లు గూగుల్ మ్యాప్‌లో చూపిస్తుందన్నారు. తాను వ్యక్తిగత ఎజెండా కోసం ఎప్పుడు కొట్లాడలేదని ప్రజల కోసమే కొట్లాడినట్లు చెప్పారు. బతుకమ్మ కుంట స్థలం నాది అనే వ్యక్తులు సేల్‌డీడ్ చూపించాలని వీహెచ్ డిమాండ్ చేశారు. బతుకమ్మ కుంటలో బతుకమ్మ ఆడే వారకు రాజీలేని పోరాటం చేస్తానని స్పష్టం చేశారు.

రంగస్థల నటులకు పురస్కారం

చిక్కడపల్లి: జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి త్యాగరాయగానసభలో నాట్యగురువులు, రంగస్థలవ్యాఖ్యాతల పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ కేవీ రమణాచారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంపిక చేసిన ప్రముఖులకు పురస్కారాలను ప్రదానం చేసి సన్మానించారు.

రతన్ టాటా గొప్ప మానవతావాది

అంబర్‌పేట్/ముషీరాబాద్‌జోన్‌బృందం: పేదవాడి 'కారు' కలలను తీర్చిన పారిశ్రామిక దిగ్గజం టాటా సంస్థల గౌరవ చైర్మన్ రతన్ నావల్ టాటా (86) మృతిపై యావత్ దేశ ప్రజలంతా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశ, విదేశాల్లో అనేక కంపెనీలు స్థాపించి బడుగు, బలహీన వర్గాల వారికి జీవనోపాధి కల్పించిన మహోన్నత వ్యక్తి మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. టాటా కేవలం వ్యాపార చిహ్నం మాత్రమే కాకుండా దయ, ప్రేమ, కరుణ, స్నేహశీలత, సమగ్రతకు చిహ్నం అని, పారిశ్రామికంగా తాను ఎదుగుతూ దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని, దేశ ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా ఉండాలని దేశభక్తిని చాటుకున్నారన్నారు. ఉప్పు నుంచి మొదలుకుని ఉక్కు వరకు విలువలు పాటిస్తూ వ్యాపారం చేయడం ప్రపంచ పారిశ్రామిక వేత్తలకు ఆదర్శమన్నారు. ఆయన మరణం దేశానికి తీరని లోటు అన్నారు.

అణగారిన వర్గాలు ఏకం కావాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాష్ట్రంలో రాజ్యాధికార సాధనకై సమస్త అణగారిన వర్గాలు ఏకం కావాలని తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ, రాజ్యాధికార జేఏసీ సమన్వయకర్త డాక్టర్ విశారధన్ మహరాజ్ పిలుపునిచ్చారు. గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కాన్షీరామ్ 18వ జయంతిని పురస్కరించుకుని రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విశారధన్ మహరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యాధికార జేఏసీ స్థాపించి కాన్షీరామ్ ఆశయాన్ని కొనసాగిస్తామన్నారు. పీడిత ప్రజలందరూ ఏకమై రాజ్యాధికార సాధనలో భాగం కావాలని పిలుపునిచ్చారు.

రైలు ఢీకొని మహిళ మృతి

కాచిగూడ: రైలు ఢీకొని ఓ మహిళ మృతిచెందిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం... జల్‌పల్లి, శ్రీరాంకాలనీకి చెందిన జగ్గమ్మ (52) ఆరాంఘర్, ఫలక్‌నుమా రైల్వేస్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా.. రైలు ఢీకొని మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీఆంజనేయస్వామి ఆలయంలో చండీహోమం నివహిస్తున్న అర్చకులు, భక్తులు




దుర్గాదేవి అలంకరణలో శంకరమఠం శారదాంబ అమ్మవారు



దుర్గాదేవిగా న్యూరామాలయ జ్ఞాన సరస్వతి



దుర్గదేవిగా అంబర్‌పేట మహంకాళి



దుర్గాదేవిగా వివేక్‌నగర్ భువనేశ్వరీదేవి



భోలక్‌పూర్ మల్లన్న దేవాలయంలో చండీ హోమం



దుర్గమ్మకు ప్రణమిల్లి

దేవీ శరన్నవరాత్రి వేడుకలు అంబర్‌పేట/ముషీరాబాద్ నియోజకవర్గాల్లో కనులపండువగా జరుగుతున్నాయి. గురువారం ఆలయాలు, మండపాల వద్ద అన్నదానం కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. చండీహోమం తదితర పూజా కార్యక్రమాలతో ఆలయ, మండపాల పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లువిరిసింది.

– అంబర్‌పేట

- భక్తిశ్రద్ధలతో దుర్గాష్టమి పూజలు
- ఆలయాలకు పోటెత్తిన భక్తజనం
- దుర్గాదేవీ అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

నల్లకుంట: ఆయురారోగ్యాలు, భోగభాగ్యాలను ఇచ్చే శ్రీ దుర్గాదేవి దర్శనంతో భక్తులు తరించారు. శరన్నవరాత్రుల్లో భాగంగా గురువారం నల్లకుంట శంకరమఠంలో అమ్మవారిని గుర్గాదేవిగా అలంకరించారు. సర్వశక్తి మయి, దివ్యరూపిణి అయిన దుర్గమ్మకు అవని జనులు జేజేలు పలికారు. అంతకుముందు ఆలయ ప్రాంగణంలోని శక్తి గణపతికి ఆదిపూజలు కావించి చంద్రమౌళీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపారాయణ, చండీపారాయణ, సప్తశతి పారాయణ, అష్టావధాన సేవలు జరిగాయి. అమ్మవారి ఆలయానికి నగరం నలుమూలల నుంచి వచ్చిన భక్తులు క్యూలైన్లలో ఇబ్బంది పడకుండా మఠం అధికారులు, స్థానిక పోలీసుల సహకారంతో ఏర్పాట్లను పరిశీలించారు. మధ్యాహ్నం దాదాపు 15 వందల మంది భక్తులకు భోజన ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం అద్వైతసిద్ధి రత్నాకర్త శాస్త్రనిధి బ్రహ్మశ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యం 'దేవీ భాగవతం'పై ఇచ్చిన ప్రవచనాలు ఆకట్టుకున్నాయి. అనంతరం లక్ష్మి ప్రసన్న నాట్య కల్ప స్కూల్ ఆఫ్ కూచిపూడి డ్యాన్స్ స్కూల్ విద్యార్థులచే 'నవదేవి వైభవం'కూచిపూడి నృత్య సేవ, లయ కళా విపంచి పెరావని జయభాస్కర్ బృందం ప్రదర్శించిన 'స్వరలయ సుధ సర్వవాద్య సమ్మేళనం'భక్తులను అలరించింది.

నేడు రాజరాజేశ్వరి అలంకరణ

◆ శరన్నవరాత్రి మహోత్సవాల్లో తొమ్మిదో రోజైన శుక్రవారం శారదామాత రాజరాజేశ్వరి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారని శంకరమఠం నల్లకుంట బ్రాంచ్ హెడ్ కె.కృష్ణారావు తెలిపారు. అదే విధంగా సాయంత్రం కొండూరి పపద్మావతి బృందం సౌందర్య లహరి పారాయణం నిర్వహించారు.

న్యూ రామాలయంలో..

◆ దేవి శరన్నవరాత్రుల్లో గరువారం మహార్నవమి కావడంతో న్యూనల్లకుంటలోని సీతారామాంజనేయ సరస్వతి ఆలయంలో దుర్గాదేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, హారతులు ఇచ్చారు. అలాగే అక్కడి యాగశాలలో చండీహోమం చేసి పూర్ణాహుతి కావించారు. భక్తులకు ప్రసాద వితరణ జరిగింది.


బాగ్ అంబర్‌పేటలోని శ్రీషిరిడీ సాయిబాబా మందిరంలో లలితా సహస్రనామార్చన


న్యూ రామాలయంలో చండీహోమం, పూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చకులు


అంబర్‌పేట బాపునగర్‌లో శరన్నవరాత్రి వేడుకల్లో బీజేపీ నేతలు భూషణ్‌చారి, అయోధ్య రాములు


యంగ్‌మెన్స్ అసోసియేషన్ మండపంలో నోట్‌బుక్స్ పంచుతున్న ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్


అరుంధతినగర్‌లో టీజేఎస్ కన్వీనర్ శ్రీనివాసయాదవ్‌ను సన్మానిస్తున్న దృశ్యం


ముషీరాబాద్‌లో.. బీఆర్‌ఎస్ నాయకులు


పటేల్‌నగర్‌లో జరిగిన పూజలో కార్పొరేటర్ విజయకుమార్‌గౌడ్


గోల్నాక ఖాద్రీబాగ్‌లో శరన్నవరాత్రి వేడుకల్లో బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్‌రావు


బాగ్ అంబర్‌పేటలో జరిగిన పూజలో కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణగౌడ్


బతుకమ్మ కుంట మైసమ్మ అమ్మవారి ప్రాంగణంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు


శంకరమఠం మార్కెట్‌లోని మాత భవాని అసోసియేషన్ మండపంలో కార్పొరేటర్ అమృత


చిక్కడపల్లిలో నేతాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ మండపంలో భక్తులు